క్లుప్తంగా

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

జి.సిగడాం: దవళపేట గ్రామంలోని లక్ష్మీగ ణపతి ఆలయ ఐదో వారికోత్సవాన్ని శుక్ర వారం వైభవంగా నిర్వహించారు. భక్తులు, కమిటీ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు.

దేవీ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న బాలభాస్కరశర్మ

ఎచ్చెర్ల: కుంచాలకుర్మయ్యపేట గ్రామంలోని దేవీ ఆశ్రమంలో శుక్రవారం పలు ప్రత్యేక పూజలు జరిగాయి. ఇక్కడ ఉన్న అమ్మవారికి పీఠాధిపతి బాలభాస్కరశర్మ అభిషేకాలు నిర్వ హించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకం గా అలంకరించారు. శ్రీచక్రాల వద్ద కుంకుమ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అన్నసమారాధన



అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

జి.సిగడాం: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం అన్నసమారాధ జరిగింది. వేంకటే శ్వరస్వామి, సూర్యనారాయణస్వామి, లక్ష్మీగ ణపతి స్వాముల కల్యాణం సందర్భంగా కొత్తపెంట, జీడిపాలెం, మానంపేట, దవళపేట గ్రామాల్లో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన



నిరసన చేపడుతున్న ఉద్యోగులు

శ్రీకాకుళం రూరల్: మండల తహసీల్దార్ కార్యా లయ సిబ్బంది శుక్రవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ వెంకట్రావు, జిల్లా కార్యదర్శి బి.వి.వి.ఎస్.రాజు, శ్రీకాకుళం డివిజన్ కార్యదర్శి డి.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు సత్కారం



ఎఫ్‌సీఏ రాష్ట్ర న్యాయ సలహాదారును సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఫెసిలిటీ క్రియేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర న్యాయ సలహాదారుగా నియమితులైన న్యాయవాది చౌదరి లక్ష్మణరా వును ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల అసోసి యేషన్ ప్రతినిధులు శుక్రవారం శ్రీకాకుళంలో సన్మానించారు. కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షుడు ఆగూరు ఉమామహేశ్వరవు, ఉపా ధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, కార్యవర్గ సభ్యులు సభ్యులు బి.వి.రమణ, పాలిశెట్టి మల్లిబాబు, కూన అన్నంనాయుడు తదిత రులు ఉన్నారు.

మంత్రి ధర్మాన పరామర్శ



కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం నగరం లోని బ్యాంకర్స్ కాలనీలో నివాసముంటున్న సీనియర్ అకౌంటెంట్ పద్మారావు ఇటీవల మృ తి చెందారు. ఆయన కుటుంబాన్ని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు శుక్రవారం పరామర్శించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి

● మంత్రి బొత్స సత్యనారాయణ



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రణస్థలం: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపీ టీసీ, జెడ్పీటీసీ సభ్యులు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావుకు తప్పనిసరిగా ఓటు వేయాల్సిందేన ని.. అలాగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాల్సిన బాధ్యత మనపైనే ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బంటుపల్లి సమీపంలో స్థానిక సంస్థలు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై నియోజకవర్గస్థాయి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటను మనమంతా తప్ప కుండా నెరవేర్చాలని.. లేదంటే ప్రతిపక్ష పార్టీలు ఏవేవో అల్లేస్తారని, ఈ ఎన్నికలకు తరువాత వచ్చే జనరల్ ఎన్నికలకు మూడిసేస్తారు. అందుకే అటు వంటి పార్టీలకు ఆస్కారం ఇవ్వొద్దని వివరించారు. ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయాన్ని అభిమానించాల న్నారు. మన మధ్య చిన్న చిన్న తారతమ్యాలున్నా పక్కన పెట్టాలని సూచించారు. రెండు రోజులపాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. పట్టభద్రుల ఓటర్లు పోలింగ్ బూత్‌కు వచ్చి సుధాకర్‌కు ఓటు వేసేలా పట్టుదలతో పని చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణు లకు దిశానిర్దేశం చేశారు.



సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి: ఎంపీ బెల్లాన

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా ఓటర్లలో అవగాహన కల్పించాలని విజ యనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ముఖ్యమంత్రి బలపర్చిన వ్యక్తినే గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.



హామీని నిలబెట్టుకున్నారు:నర్తు రామారావు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్య ర్థి నర్తు రామారావు మాట్లాడు తూ.. 2019 ఎన్నికల సమ యంలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తానని సీఎం జగన్ ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నారన్నారు. అందరికీ విధేయుడుగా ఉంటానని తనను గెలిపించాలని కోరారు.



సీఎం జగన్ మాటను గౌరవించాలి: ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మాట్లా డుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాటను గౌరవిస్తూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్య ర్థి నర్తు రామారావు, పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించేలా అం దరూ పని చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ బల్లాడ హేమా మాలినిరెడ్డి, ఎచ్చెర్ల నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు నెక్కల నాయుడుబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, రణస్థలం, లావేరు, జి.సిగడాం జెడ్పీటీసీ సభ్యులు టొంపల సీతారాం, మీసాల సీతంనాయుడు, కాయల వెంకట రమణ, నాయకులు చిల్లవెంకటరెడ్డి, పైడి శ్రీనివా సరావు, రొక్కం బాలకృష్ణ, మీసాల శ్రీనివాసరావు, దన్నాన రాజీనాయుడు, జరుగుళ్ల శంకరరావు, బల్లాడ జనార్దన్‌రెడ్డి, సనపల నారాయణ రావు, మూగి శ్రీరాములు, మీసాల వెంకట రమణ, బూరాడ వెంకటరమణ, డోల వెంకట రమణ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలి



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్‌ఎంపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజ కవర్గం వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రచారం చేశారు. ఎస్‌ఎంపురం, ఇబ్రహింబాద్, లింగాలపేట గ్రామాల్లో గ్రామస్థాయి నాయకులు పట్టభద్రులను కలిసి ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో సనపల నారాయణరావు, మాడు గుల మురళీధర్‌బాబా, కేవీసీ సత్యనారాయణ, కూన అప్పలనాయుడు పాల్గొన్నారు.

● జి.సిగడాం: సుధాకర్‌కు మద్దతుగా నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, చిత్తిరి మోహన్ ఆనందపు రం, దవలపేట, అబోతులపేట గ్రామాల్లో ప్రచారం చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావును కూడా గెలిపించాలని కోరారు. పేడాడ సత్తెరాజు, బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్, నారా యణరావు, స్వాతికుమార్ ఉన్నారు.



జి.సిగడాం: ప్రచారం చేస్తున్న నాయకులు

శ్రీకాకుళం/పీఎన్ కాలనీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీచేస్తున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఫ్రెండ్స్ ఆఫ్ ది ఇయర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు, వాకర్స్ కోఆర్డినేటర్ వైద్యుడు శ్రీనివాస పట్నాయక్ పిలు పునిచ్చారు. పాత శ్రీకాకుళం ప్రాంతంలో శుక్ర వారం పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పోలు మహంతి ఉమామహేశ్వరరావు, వినీల బాయ్ పట్నాయక్, బురిడీ గౌరీశంకర్, నాయుడు, హరి బాబు, శాంతారం, మన్మధరావు, ఆర్.ఎస్.దొర, అప్పారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం: పాత శ్రీకాకుళంలో ఓటర్లకు కరపత్రాలు అందజేస్తున్న శ్రీనివాస పట్నాయక్

వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతికి సంతాపం



ఎచ్చెర్ల క్యాంపస్: పొలయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, సర్పంచ్ డొంక అదిలక్ష్మి భర్త పోలయ్య శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పోలయ్య మృతదేహానికి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజే శారు. నాయకులు బొడ్డేపల్లి సుధాకర్, చిలక సన్యా సప్పడు, వెంకునాయుడు కూడా నివాళులర్పించిన వారిలో ఉనాన్‌ర.

పరామర్శ

జి.సిగడాం: జి.సిగడాం సహకార సంఘం మాజీ డైరెక్టర్, ఆనందపురం సచివాలయం గృహసార ధుల కన్వీనర్ పేడాడ శ్యామలరావును ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించారు. శ్యామలరావు ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై ఆరాతీశారు. వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీ టీసీ సభ్యుడు కాయల రమణ, పార్టీ నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్ ఉన్నారు.

● రణస్థలం: పాతర్లపల్లి గ్రామానికి చెందిన వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మండాది టిక్క అప్పన్న కుమారుడు ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ తదిత రులు ఉన్నారు.

సంతోషిమాతకు పూజలు



అమ్మవారికి హారతిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషి మాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో అమ్మవారికి అష్టోత్తర శతనా మాలతో పూజలు చేసి మహా హారతి నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్ర మంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

మదీనాబాబాను దర్శించుకున్న స్పీకర్ సీతారాం



ప్రార్థన చేస్తున్న తమ్మినేని సీతారాం దంపతులు

గార: కళింగపట్నం మదీనాబాబాను అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం సతీసమేతంగా శుక్ర వారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన దంపతులకు ముజావర్లు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ ఆయన మాట్లా డుతూ బాబా దర్శనం ఆనందం కలిగించింద న్నారు.

నులి పురుగుల నిర్మూలనపై సిబ్బందికి శిక్షణ



మాట్లాడుతున్న డాక్టర్ జగదీష్

లావేరు: జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్ర మాన్ని సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలని మురపాక పీహెచ్‌సీ వైద్యులు డాక్టరు కె.జగదీష్, డాక్టర్ టి.సౌమ్య అన్నారు. దీనిపై పీహెచ్‌సీ వద్ద వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 14వ తేదీన జరిగే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాల లకు అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా అందజేసి పిల్లలతో మింగించాలన్నారు. పిల్లలకు నులి పురుగుల నిర్మూలన మాత్రలు వేయడం వలన రక్త హీనతను నివారించడం, పోషకాలను మెరుగు పర చడం, చదువుపై ఏకాగ్రతను పెంచడం చేస్తుంద న్నారు. పిల్లలకు మాత్రలు వేయించేలా తల్లిదం డ్రులు దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు రట్టి శ్యామ్‌సుందర్, పైడి శ్యామ్, పీహెచ్ఎన్ ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు ఔదార్యం



సామగ్రి వితరణ చేస్తున్న యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని బెహరా మనోవికాస్ కేంద్రానికి యూనియన్ బ్యాంకు శ్రీకాకుళం యూనిట్ సిబ్బంది సామగ్రి అందజేసి ఔదార్యం చాటుకున్నారు. ఏపీహెచ్‌బీ కాలనీలోని బెహరా మనోవికాస కేంద్రంలో కార్పొరేట్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గ్రైండర్, ఫ్యాన్లు, ఎల్‌ఈడీ లైట్లు, ట్యూబ్ లైట్లు, నీటి డ్రమ్ములు శుక్రవారం అం దజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ గురునాథరావు మాట్లాడుతూ యూని యన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం మూడు జిల్లాల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమం లో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్ దుర్గాప్రసాద్, చీఫ్ మేనేజర్లు తోలాన మాధురి, మహేష్, బాబూ అవినాష్, వీఎల్‌ఎస్ గుప్తా, సింహా చలం, కృష్ణ, పవన్, నిర్వాహకులు కె.శ్యామ లాకుమారి, బీఎస్‌ఆర్ శేఖర్, కె.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

30 రకాల విత్తనాలతో భూసారం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రధాన పంట సాగుకు ముందు 30 రకాల విత్తనాలు సాగుచేసి దక్కిదున్నటం వల్ల భూసారం పెరుగుతోందని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ఎంసీఆర్‌పీ మన్మథరావు అన్నారు. బొంత లకోదూరు గ్రామంలో మహిళలు, స్వయం సహాయ సంఘాల సభ్యులతో ఏపీ కమ్యూనిటీ మేనేజ్ ప్రకృ తి వ్యవసాయం ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం సాగు–నేల బాగు నినాదంతో ర్యాలీ నిర్వహించా రు. ప్రధానంగా 30 రకాల్లో పప్పు దినుసులు, చిరు ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, ఆకు కూరలు, కూర గాయలు, తీగ జాతి వంటి రకాలు విత్తనాలు సాగు చేసి, నెలరోజుల తరువాత దుక్కి దున్ని ప్రధాన పం ట సాగు చేయడం వల్ల భూసారం పూర్తిస్థాయిలో మెరుగవుతుందని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బం ది రమేష్, లీడ్ ఫార్మర్లు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళులు



లావేరు: పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది

శ్రీకాకుళం న్యూకాలనీ: మహిళల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్య మకారిణి నేటితరం మహిళలకు ఆదర్శప్రాయురా లిగా నిలుస్తారని హయాతీనగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.స్వరాజ్య లక్ష్మి అన్నారు. శుక్రవారం పాఠశాలలో సావిత్రి బాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భం గా మ్యాథ్స్ ఒలింపియాడ్–2022 పరీక్షలో 2వ ర్యాం కు సాధించిన బి.పల్లవిని అభినందించారు.

మహిళల విద్యాభివృద్ధికి పూలే కృషి

లావేరు: మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని పెదలింగాలవలస పం చాయతీ సర్పంచ్ లుకలాపు యశోద, ఏఎంసీ మాజీ డైరెక్టరు లుకలాపు అప్పలనాయుడు అన్నారు. లిం గాలవలసలోని జగనన్న ప్రజాసంకల్ప కార్యాల యంలో ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధం తిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పిం చారు. మహిళల హక్కుల కోసం కృషి చేసిన పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ శివాంగం నాగరాజు, వార్డు సభ్యుడు ఇప్పిలి క్రిష్ణ, నాయకులు మీసాల నారా యణరావు, జగ్గురోతు రాము, పతివాడ గురునా యుడు, వలంటీర్లు పాలొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



టీకాలు వేస్తున్న దృశ్యం

గార: పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని కొర్లాం సర్పం చ్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ పీస శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం కొర్లాంలో డాక్టర్ షణ్ముఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. ప్రతి పంచాయతీలోనూ రైతు భరోసా కేం ద్రం ఆధ్వర్యంలో ఉచితంగా టీకాలు వేస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

పైపులైన్‌కు మరమ్మతులు



లావేరు: పోతయ్యవలసలో పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి



ఎచ్చెర్ల: మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

ఎచ్చెర్ల: ధర్మవరం పంచాయతీ రామజోగిపేట గ్రామంలో పాడైన మంచినీటి పైపులైన్‌కు శుక్ర వారం మరమ్మతులు చేపట్టారు. పైపులైన్ పాడవ్వ డంతో కలుషిత వస్తుండడంతో దీన్ని నివారించడా నికి పంచాయతీ నిధులతో మరమ్మతులు చేప ట్టామని సర్పంచ్ అల్లు కన్నబాబు తెలిపారు.

పోతయ్యవలసలో..

లావేరు: పోతయ్యవలస గ్రామంలో రక్షిత మంచి నీటి పథకం పైపులైన్ పాడవడంతో కుళాయిలు ద్వారా సక్రమంగా నీరు రావడం లేదు. విషయం తెలియడంతో సర్పంచ్ కొంపెల్ల అప్పన్న, పం చాయతీ కార్యదర్శి శుక్రవారం కూలీలతో పైపులైన్ పాడైన చోట తవ్వకాలు చేపట్టి మరమ్మతులు చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నవధాన్యాల సాగుపై అవగాహన

సారవకోట: చీడిపూడి, గుమ్మపాడు రైతు భరోసా కేంద్రాల పరిధిలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఆర్‌టీ వో హేమసుందర్ నవధాన్యాల సాగుపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. నవధాన్యాలు పండించడం వలనభూమి ఎలా సారవంతం అయ్యే విధానం, దాని వలన రైతులకు చేకూరే ప్రయోజనాలను వివరించారు. రైతులు ఒకే రకమైన పంట వేసేందుకు ఆసక్తి చూపిస్తుండడం తో నేల సారం తగ్గిపోతోందన్నారు. వరితో పాటు అపరాలు సాగు చేయాలన్నారు. సిబ్బంది రమణ, శోభన్‌బాబు, సంజీవరావు, జ్యోతమ్మ, మోహన్ ఉన్నారు.

నవధాన్యాల సాగుతో భూమి సారవంతం

కొత్తూరు: దమ్ములకు ముందు పొలాల్లో నవధాన్యా లు సాగు చేయడం ద్వారా పంటలు ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు భూసారం పెరుగుతోందని ప్రకృతి వ్యవసాయం కొత్తూరు వ్యవసాయ సబ్ డివిజన్ యాంకర్ బాబాజీ అన్నారు. నవధాన్యాల సాగుపై సిరుసువాడలో సర్పంచ్ వి.పోలినాయుడు ఆధ్వర్యంలో రైతులతో కలిసి అవగాహన ర్యాలీ శుక్ర వారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డు తూ.. రసాయన ఎరువులకు స్వస్తి పలికి ప్రకృతి వ్యవ సాయంపై ప్రతి రైతు దృష్టి సారించాలన్నారు. ఎంటీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గాలిపటాల పండుగ



గాలిపటాల పండుగలో చిన్నారులు

లావేరు: తాళ్లవలస గ్రామంలోని అంగన్‌వాడీ కేం ద్రంలో శుక్రవారం గాలిపటాలు పండుగ నిర్వహిం చారు. సచివాలయం ఎంఎస్‌కే ఎన్.కామేశ్వరి, అం గన్‌వాడీ కార్యకర్త ఎం.వెంకటలక్ష్మిలు గాలిపటాలు తయారు చేసి కేంద్రంలో ప్రదర్శించారు. గాలిపటాల గురించి చిన్నారులకు తెలియజేశారు. అనంతరం గ్రామంలో గాలిపటాలతో ర్యాలీ చేశారు.

పింఛన్ మంజూరుకు చర్యలు



సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: మండలంలోని కె.మత్స్యలేశం గ్రామానికి చెం దిన బొంది కొర్లయ్యకు వెంటనే వృద్ధాప్య మం జూరుకు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు సిబ్బందికి సూచించారు. తనకు పింఛన్ రావడం లేదని కొర్లయ్య చెప్పగా నేరుగా సచివాలయానికి వెళ్లి సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మార్పు పృథ్వీరాజ్, కెప్టెన్ ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ఎచ్చెర్ల: ఉపాధి వేతనదారులు సమ య పాలన పాటిం చాలని సాంకేతిక సహా యకుడు టి.సురేష్ సూచించారు. జర్జాం లో చేపడుతున్న పను లను శుక్రవారం పరిశీ లించారు.